1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

డిష్యుం డిష్యుంపై ఆరా

నవతెలంగాణ-నవీపేట్

నవీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గం 'డిష్యూం డిష్యూంపై' నవతెలంగాణలో ప్రచురితమైన కథనం పట్ల ఇంటలీజెన్స్ ఆరా తీస్తున్నట్టు సమాచారం. సొసైటీ బాడీ మీటింగ్ తర్వాత ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ పర్మిట్ రూమ్‌లో దావత్ చేసుకోగా చైర్మన్‌తో పాటు ఇద్దరు డైరెక్టర్లు బాహాబాహీకి దిగిన ఘటనపై నిజామాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. సొసైటీ డైరెక్టర్ల మధ్య బాహాబాహీకి రాజకీయ కారణాల.. లేదా సొసైటీలో లావాదేవీల విషయం ఏమైనా ఉండవచ్చా మరి ఏదైనా కారణం కావచ్చా అని ఆరా తీస్తున్నారు. దీంతో సొసైటీ పాలకవర్గ సిబ్బందిలో ఆందోళన మొదలైంది. స్థానికంగా ఈ విషయం ఎంతో చర్చనీయాంశ అవుతుండగా.. రాజకీయ అంశంగా మారింది.



బాడీ మీటింగ్ తర్వాత పర్మిట్‌రూమ్‌లో దావత్

రెండు సార్లు నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇచ్చిన వారి పేర్లు తొలగించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ పదోన్నతుల సీనియారిటీ జాబితా నుండి గతంలో పదోన్నతుల సందర్భంగా రెండు సార్లు నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇచ్చిన ఉపాధ్యాయుల పేర్లు తొలగించి, తదుపరి అర్హత కలిగిన ఉపాధ్యాయుల పేర్లు, పదోన్నతుల జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఫ్) జిల్లా కమిటీ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా సబ్జెక్టుల వారీగా పదోన్నతుల కోసం ఏర్పడిన ఖాళీల సంఖ్యను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.సత్యానంద్, జిల్లా కార్యదర్శి జి. ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు ఈ. శ్రీనివాస్, ఎం. భాజన్న పాల్గొన్నారు.



జూనియర్ కాలేజీకి

త్వరలో నూతన భవనం

- నవతెలంగాణ కథనం పట్ల ఎమ్మెల్యే స్పందన..
- అడ్మిషన్‌లు చేపట్టాలని ఆదేశించడంతో కాలేజీని సందర్శించిన విద్యాశాఖ నోడల్ అధికారి షేక్‌సలాం

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండలానికి జూనియర్ కాలేజీ మంజూరైనా భవనం, అధ్యాపకులను, సిబ్బందిని నియమించకపోవడంపై 'కాలేజీ ఇచ్చారు.. సిబ్బందిని మరిచారు' అంటూ నవతెలంగాణలో 9వ తేదీనా కథనం ప్రచురితం కావడం పట్ల జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు స్పందించారు. వెంటనే అడ్మిషన్‌లు చేపట్టాలని ఇంటర్ నోడల్ అధికారికి ఆదేశించడంతో మంగళవారం అధికారి షేక్ సలాం స్కూల్లో కొనసాగుతున్న కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంసాగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే కొత్త భవనాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అప్పటివరకు నిజాంసాగర్ పాత బస్టాండ్ వద్ద పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్‌ను కాలేజీ కోసం ఉపయోగించుకోవాలని సూచించినట్టు తెలిపారు. అడ్మిషన్ల కోసం వివిధ గ్రామాలకు తిరిగి జూనియర్ కాలేజీపై విస్తృతంగా ప్రచారం చేస్తూ తల్లిదండ్రులకు వివరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సాయిరాం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లికార్జున్, రాము రాథోడ్, అనిస్, గాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజ్‌కు మొత్తం 12 మంది అధ్యాపకులు అవసరం కానీ ఇప్పటికీ ఒక్క అధ్యాపకులు కూడా మంజూరు కాలేదు. ఈ విద్యా సంవత్సరం అయినా అధ్యాపకులు మంజూరు అవుతదో లేదో వేచి చూడాల్సిందే. ఎమ్మెల్యే ఆదేశాల నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకొని అధ్యాపకులను నియమించాలని మండల వాసులు కోరుతున్నారు.


అడ్మిషన్ అందజేస్తున్న దృశ్యం

మంచినీటి ఎద్దడి తలెత్తనీయొద్దు

- అవసరమైన చర్యలు తీసుకోవాలి
- ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ఎస్సి,ఎస్టీ, ఓబిసి, మైనారిటీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో మంచినీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించిమాట్లాడారు. పైప్‌లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి అరికడుతూ మంచినీటిని సరఫరా చేయాలన్నారు. కామారెడ్డి మునిసిపాలిటీల్లో 18,800 గృహ సముదాయాలకు ప్రతిరోజు 18.23 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా మిషన్ భగీరథ, పెద్ద చెరువు, బోర్ వెల్స్ ద్వారా 10.59 మిలియన్ లీటర్ల నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్నామన్నారు. తరచూ జీపిఆర్ పైప్ లైన్ లీకేజీలవల్ల నీరు సక్రమంగా రావడం లేదని, భవిష్యత్తు పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇందల్వాయి నుండి మల్లన్నగుట్ట వరకు 24.7 కిలో మీటర్ల మేర రూ.195కోట్లతో నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టనున్నామని, టెండర్లు పూర్తయ్యాయని నిధుల మంజూరు కోసం మంత్రితో చర్చించి ఆరు మాసాలలో పనులు పూర్తి చేస్తామన్నారు. అమృత్ 2.0 కింద కామారెడ్డి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు రూ. 93 కోట్లతో రూపొందించిన కార్యక్రమం అగ్రిమెంట్ కావలసి ఉన్నదని, త్వరలో అగ్రిమెంట్ చేసుకొని పనులు ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం పెద్ద చెరువు తో పాటు టేక్రియాల్ చెరువు నుండి కామారెడ్డి పట్టణానికి మంచినీటి సరఫరాకు విడివిడిగా ప్రతిపాదనలు రూపొందించవలసినదిగా అధికారులకు సూచించారు. పనులు పూర్తి కావడానికి సమయం పడుతున్నందున తాత్కాలికంగా నీటి ఎద్దడి నివారణకు బోర్ వెల్స్ రీఛార్జ్‌కు చర్యలు తీసుకోవలసిందిగా మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. కాగా మునిసిపాలిటీలో రూ. 21 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని, అందులో ఫిల్టర్ బెడ్‌ల ద్వారా మంచినీటి సరఫరాకు రూ. 17 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని ప్రభుత్వ సలహాదారుకు తెలుపగా సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, నీటి పన్ను వసూలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

టిఎఫ్ ఐడిసి పథకారం కింద కామారెడ్డి మునిసిపాలిటిటీ లో రూ. 24 కోట్లతో పలు పనులు చేపడుతున్నామని షబ్బీర్ అలీ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేస్తున్న నీరు పసుపు రంగులో వస్తున్నదని, వాసన వేస్తున్నదని ఫిర్యాదులు వస్తున్నాయని, నాణ్యత గల నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. కాగా గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకాధికారులు గత మే 7 నుండి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లీకేజీలను అరికట్టడంతో పాటు బోర్ వేల్స్, రీ-ఛార్జి, మోటార్ల బిగింపు, నీటి సరఫరా కానీ ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా సరఫరా వంటి వంటి పనులు చేపట్టారని, ప్రస్తుతం నీటి ఎద్దడి లేదని కలెక్టర్ వివరించారు. రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించే కాళేశ్వరం 22 వ ప్యాకేజి పనుల ప్రగతిని సమీక్షిస్తూ ప్రస్తుత సంవత్సరంలో చేపట్టు పనులు, పెండింగ్ బిల్లుకు సంబంధించి రూ. 375 కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్ ఈఈ విద్యావతికి సూచించారు.

ఈ సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఈ రాజేంద్ర కుమార్, ఈఈలు స్వప్న, నరేష్ కుమార్, రమేష్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ తిరుపతి కుమార్, డిపిఓ శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

జీతం పైసలతో

సంక్షేమం అమలు చేస్తా

- ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నవతెలంగాణ-గాంధారి(లింగంపేట్)

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నాకు వచ్చే ఎమ్మెల్యే జీతం డబ్బులతో నియోజకవర్గంలోని పేద ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తానని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్‌మోహన్‌రావు తెలిపారు. గాంధారి మండలంలోని సర్వపూర్‌కు చెందిన కాంగ్రెస్ పారీ గ్రామ కమిటీ అధ్యక్షులు దొంతుల బోయిన వెంకట్ ఆరు నెలల క్రితం మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మంచి కార్యకర్తను కోల్పోయామని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడు నిరుపేద కావడంతో పూరి గుడిసెలో జీవించడం ఇద్దరు చిన్నపిల్లలు ఉండడం తో పరిస్థితిని చూసి చలించిపోయారు. ఇంటి నిర్మాణానికి తన మొదటి జీతం 4 లక్షలు విరాళంగా మృతుడి భార్య అంజమ్మకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు మాట్లాడుతూ భర్త అకాల మరణంతో, కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొందని, ఇద్దరు చిన్న పిల్లలతో దిక్కుతోచని అంజమ్మకు అండగా నిలిచేందుకు తన మొదటి జీతంతో ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి వెంకట్ కుటుంబాన్ని ఆదుకుంటున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు తన కుటుంబం లాంటివారని, వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా తాను అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తకి భరోసా ఇచ్చారు.

ఇంటి పెద్ద చనిపోతే, భార్యా పిల్లలు గౌరవంగా బతకడానికి కూడు, గూడు ఎంతో అవసరమని, ఇటువంటి నిరుపేదలకు తన స్వంతంగానే కాకుండా, ప్రభుత్వపరంగా కూడా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు చేసిన సేవ మరువలేమన్నారు. రుణపడి ఉంటామని అన్నారు. కేవలం ఒక్క రూపాయి మాత్రమే జీతం తీసుకొని మిగిలిన జీతం ఎల్లారెడ్డి పెదాల కోసం ఖర్చు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పు రాజు సింగసాని శీను జెడ్పిటిసి శంకర్ నాయక్ మనోహర్ రావు శ్రీకాంత్ రెడ్డి బాలరాజు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



సెలవులకు.. ఇక సెలవు

- నేటి నుండి స్కూళ్లు పున:ప్రారంభం
- విద్యార్థులకు వెల్‌కం చెబుతున్న బడులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/నిజామాబాద్‌సిటీ

వేసవి సెలవులకు టాటా చెప్తూ పిల్లలను బడిబాట పట్టనున్నారు. నేటి నుంచి స్కూళ్లు పున:ప్రారంభం కానున్నాయి. 2024-25 విద్యాసంవత్సరం బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఇన్ని రోజుల పాటు సెలవులతో ఇండ్లకే పరిమితమైన విద్యార్థులు బ్యాగులు ధరించి స్కూల్ బాట పట్టనున్నారు.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 1756 ప్రభుత్వ, ప్రయివేటు, గురుకులాలు, రెసిడెన్సియల్ పాఠశాలలున్నాయి. వీటిల్లో మొత్తం సుమారు 2.80 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గత విద్యాసంవత్సరంలో ఏప్రిల్ 23 నుండి పాఠశాలలకు సెలవులను ప్రకటించారు. జూన్ 12 వరకు సరదాగా ఆడుకుంటూ పాడుకుంటూ ఉన్న విద్యార్థులు ఇక వాటికి బాయ్‌బాయ్ చెప్పి ఇక నేటి నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. విద్యార్థులందరికీ నేటి నుంచి ప్రారంభం కాబోతున్న విద్యా సంవత్సరానికి వెల్‌కం చెబుతున్నాయి. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌లు ప్రభుత్వ పాఠశాలల్లో సిద్ధంగా ఉన్నాయి. బుధవారం శుభ్రంగా తలస్నానం చేసి, నచ్చిన ఉతికిన బట్టలు వేసుకుని పాఠశాలకు రావాలని అధ్యాపకులు విద్యార్థులకు పిలుపునిచ్చారు.

పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

కాగా జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి స్కూళ్లు రీఓపెన్ కానున్న నేపథ్యంలో డీఈవో ఎన్‌వి. దుర్గాప్రసాద్ పలు ప్రభుత్వ స్కూళ్లను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనుల పురోగతిని పరిశీలించారు. దాదాపు 50 రోజుల సెలవుల తర్వాత స్కూళ్లు తెరుచుకోనున్న నేపథ్యంలో స్కూళ్లల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. బడిబాటలో భాగంగా విద్యార్థుల చేరికపై ఆరా తీశారు.

బిచ్కుంద

నూతన ఏడిఏగా లక్ష్మీప్రసన్న

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏగా లక్ష్మీ ప్రసన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఇప్పటివరకు టెక్నికల్ ఏడీఏగా విధులు నిర్వహించారు. ఎడిఏ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించరాదని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడతామన్నారు. రైతులు విత్తనాలు, ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ కొనుగోలు చేసినప్పుడు తప్పక రసీదు ఇవ్వాలని ఫర్టిలైజర్స్ ఏంఆర్పి ధరలకే వికరించాలని ఫర్టిలైజర్ బస్తాలను షార్ట్ ఏజ్ నేపంతో ఎక్కువ ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తే నకిలీ విత్తనాలు అమ్మిన దుకాణ యజమానులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



శిథిలావస్థకు చేరిన భవనం కూల్చేయండి

- పై కప్పు తీసివేసి రేకులు వేయండి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-లింగంపేట్

వర్షాకాలం సమీపిస్తుండడంతో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాన్ని వెంటనే కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం లింగంపేట మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలో గల ఉన్నత పాఠశాలను సందర్శించారు. నేటి నుంచి విద్య సంవత్సరం ప్రారంభం కావడంతో పాఠశాలలో నెలకొన్నటువంటి ప్రధాన సమస్యలను తరగతి గదులను ఆయన పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలు క్రితం పాఠశాల భవనం నిర్మాణం చేపట్టిన ప్రస్తుతం శిథిలావ్యవస్థకు చేరుకొని నిరుపయోగంగా ఉండడంతో వెంటనే కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పాటించాలని ఆయన అన్నారు. పాఠశాలలో 163 విద్యార్థిని విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నప్పటికిని తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది అవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన అదనపు గదుల నిర్మాణ కొరకు వెంటనే ప్రతిపాదనలను పంపించాలని ఎమ్మెల్యే నిధులతో నిర్మాణం చేపడతామన్నారు. అదేవిధంగా పాఠశాలకు చుట్టు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఎన్‌ఆర్‌ఈజీఎస నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు వెంటనే పంపించాలని ఆయన సూచించారు. నాలుగు గదులలో పెచ్చూలూడిపోవడంతో రెండు గదులు స్లాబ్ ను తొలగించాలని సూచించారు. మరో రెండు గదులు పై కప్పులపై షీట్ వేయాలన్నారు. గ్రామంలో పాఠశాల సమీపంలో స్మశానవాటికలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ ప్రజలు కలెక్షన్ వెంటనే సబ్‌స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటికలో ఏర్పాటు చేసుకోవాలని అక్కడికి మార్చాలని ఆయన సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కోసం మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పనులు పూర్తవుతున్నాయన్నారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ డిఇ వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి రామస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషయ్య, ఇరిగేషన్ ఏఈ కన్నయ్య, మాజీ ఎంపీపీ మోహిత, ఎంపిటిసి సాయి కిరణ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

నేడు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-బోధన్

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 11 గంటలకు బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయనున్నట్టు బోధన్ ఎంఈఓ నాగనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి పిల్లలకు అందజేయనున్నట్టు పేర్కొన్నారు.

రిజిస్టర్‌లో సంతకం.. విధులకు డుమ్మా

- గాడి తప్పిన మండల పరిషత్ పాలన
- చర్యలకు జిల్లా అధికారుల ఆదేశాలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాజకీయ నాయకుల, జిల్లా ఉన్నత అధికారుల అండతో కొందరు అధికారులు కొందరు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. విధులకు రాకుండానే వచ్చినట్లు డ్యూటీ రిజిస్టర్‌లో సంతకాలు పెట్టిన స్వంత పనులు చేసుకుంటున్న వైనం కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్ మండల్ పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రస్తుత సూపరింటెండెంట్ మాజీ ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ బాను ప్రకాష్ విధులకు రాకుండానే డ్యూటీ రిజిస్టర్‌లో సంతకాలు పెట్టినట్టు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. బీర్కూర్ సూపరింటెండెంట్ భాను ప్రకాష్ మే నెలలో 16 వరకు ఎన్నికల విధుల్లో భాగంగా పని చేశారు. 17న విధులకు హాజరై, ఆరోగ్యం బాగాలేదని చెప్పి మే మాసంలోని 18 నుంచి 21 వరకు సెలవు పెట్టారు. దీనికి ప్రస్తుత ఎంపీడీఓ భారతి అనుమతి ఇచ్చారు. కాగా బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయానికి నవతెలంగాణ వెళ్లగా అక్కడ సూపరింటెండెంట్ లేక పోవడంతో అక్కడ ఉన్న సిబ్బంది సూపర్ డెంట్ రాలేదని వివరణ ఇచ్చారు. మే మాసంలో 23న ప్రస్తుత ఎంపీడీవో సెలవుపై వెళ్లగా ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ బాను ప్రకాష్ విధులు నిర్వహించారు. దీనితో సెలవు పెట్టిన చిట్టి చూపి 18 నుంచి 22 వరకు సంతకాలు పెట్టారు.


విధులకు డుమ్మా కొట్టి డ్యూటీ లో ఉన్నట్లు గా డ్యూటీ రిజిష్టర్ లో సంతకాలు పెట్టడంతో స్థానికులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పని చేయకుండా సంతకాలు పెట్టి, విధులకు డుమ్మకొట్టే అధికారులతో మండలంలో మండల పాలన, గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పుడంతో ప్రజలకు సేవలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పని చేసే చోటనే తోటి ఉద్యోగుల పట్ల వ్యవహరించిన తీరు తోటి ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక బాధ్యత గల అధికారి ఇంత పెద్ద కార్యాలయానికి పెద్ద అధికారి సెలవు పెట్టి విధులకు రాకుండానే డ్యూటీ రిజిస్టర్ లో సంతకాలు పెట్టడం ఏమిటని పలువురు ఉన్నత అధికారులకు ప్రశ్నిస్తున్నారు. జిల్లా సిఈఓ చందర్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా బీర్కుర్ ఎంపీడీవోకు వివరణ ఇవ్వాలని ఆదేశించామన్నారు.

విధులకు డుమ్మా కొట్టిన అధికారిపై చర్యలు

మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండ్ భాను ప్రకాష్‌కు మే నెలలో 18 నుంచి 21 వరకు సెలవు మంజూరు అయిందని, అయినా సంతకాలు చేయడం పట్ల మెమో ఇచ్చినట్టు ఎంపీడీఓ భారతి వివరణ ఇచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపడుతున్నట్టు తెలిపారు.





రిజిస్టర్‌లో సంతకాలు పెట్టిన దృశం

నవతెలంగాణ
2
నిజామాబాద్
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్యాపూర్ తాండ, గాంధీనగర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ శివారులో ఉన్న నర్సరీ ప్లాంట్లను, అవెన్యూ ప్లాంటేషన్‌ను ఏపీఓ పద్మ మంగళవారం సందర్శించారు. ఉపాధి హామీ పను లను పరిశీలించి కూలీల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ హరిందర్, గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే పరిశీలించిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-మాక్లూర్



మండల కేంద్రంలోని కృష్ణ నగర్ గ్రామంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను అధికారులతో కలిసి మంగళవారం పర్యవేక్షించారు. బోర్గం గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింది జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మండల ఎంపీడీఓ క్రాంతి, పంచాయతీరాజ్ ఏఇ శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సెట్ సర్టిఫికేట్ వెరిఫికేషన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

డిప్లొమా కోర్సు పూర్తయి ఇంజనీరింగ్ కోర్సు చేయుటకు సంబంధించిన ఈ సెట్-2024 మొదటి విడత కౌన్సిలింగ్ కి సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ సోమవారం నుంచి మొదలైంది. ఇందులో భాగంగా మంగళవారం స్లాట్ బుక్ చేసుకున్న 346 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేశారని జిల్లా సమన్వయకర్త సి. శ్రీరామ్ కుమార్, సిస్టమ్ అడ్మిన్ కె.భాను చందర్ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 12 వరకు ఉంటుందని తెలిపారు. వెరిఫికేషన్ పూర్తయిన విద్యార్థులు వెబ్ ఆప్షన్ 10 నుండి 14 వరకు నమోదు చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు https://tgecet.nic.in website లో సంప్రదించాలని కోరారు.

మిషన్ భగీరథ సర్వేకు ప్రజలు సహకరించాలి

ఎంపీఓ రాజ్ కాంత్ రావు



భగీరథ గురించి తెలుసుకుంటున్న అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని అన్ని గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ సర్వేకు గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని ఎంపీఓ రాజ్ కాంత్‌రావు అన్నారు. మిషన్ భగీరథ సర్వేలో బాగంగా ఇందల్‌వాయి మండలంలోని అమ్సన్‌పల్లి, వెంగళ్‌పాడ్ గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీరు వస్తుందా లేదా అనే విషయంపై ఆరా తీస్తూ ఒక యాప్‌లో వివరాలను నమోదు చేస్తున్నామని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బందితో ప్రతి ఇంటికి తిరిగినప్పుడు కనెక్షన్ ఉంటే వివరాలు చెప్పాలని లేకపోతే కొత్త కనెక్షన్ గురించి సైతం వివరాలు తెలిపితే యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వ ఆదేశానుసారం వారికి సైతం నల్ల కనెక్షన్‌లను అందజేయడం జరుగుతుందని అన్నారు. దీనికోసం ప్రతి గ్రామంలోని ప్రజలందరూ గ్రామపంచాయతీ సిబ్బందికి సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందజేసే విధంగా చూడాలని ఎంపీఓ ప్రజలకు సూచించారు. అయన వేంట పంచాయతీ కార్యదర్శి యశ్వంత్, తదితరులు ఉన్నారు.

రూ.కోటీ 70లక్షలు రుణాలు ఇవ్వాలి

- మ్యాక్స్ 24వ మహాజన సభలో తీర్మానం



మాట్లాడుతున్న మహిళా సంఘం నాయకురాలు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఇంటి దీపం ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం 24వ వార్షిక మహజన సభ సంఘం మండల అధ్యక్షురాలు బోపతి చిన్నమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 26 గ్రామాల సభ్యులు హాజరయ్యారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సభ్యుల వారి అవసరాల నిమిత్తం రూ.4కోట 58 లక్షల ఋణాలు ఇప్పటం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.20 లక్షల వరకు మిరులు వచ్చిందని అధ్యక్షురాలు తెలిపారు. ప్రతి సభ్యురాలు తీసుకున్న రుణం తిరిగి క్రమం తప్పకుండా కట్టుకోవాలని, ఈ వచ్చే సంవత్సరంలో 20 కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని, అలాగే సభ్యుల అవసరాలకు రూ.1 కోటి 70 లక్షలు రుణాలు ఇవ్వాలని మహజన సభ తీర్మాంచారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ కొక హైమద్, మాజీ ఉపసర్పంచ్ అనిత, కమిటి సభ్యులు పెద్దమ్మ, పుష్పాబాయి, ఉషారాణి, చంద్రకళ, వల్లమ్మ సంపూర్ణ, మ్యాక్స్ మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది ముత్తెన్న రూచిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన డిసిసిబి చైర్మన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని సిఎం క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

స్కూల్ యూనిఫామ్ అందజేత

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని చిన్నాపూర్, కులాస్పూర్, ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపిఎం సాయిలు, ఏపీఎం మోహన్, సీసీలు శ్రీదేవి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పనుల పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రాజారాం నగర్, సైదాబాద్ కాలనీలోగల అమ్మ ఆదర్శ పాఠశాలలను మంగళవారం మునిసిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ రఘు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సులను పెంచి ఉచిత బస్సు పథకం విస్తరించాలి

- ప్రగతిశీల మహిళా సంఘం

రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి

నవతెలంగాణ-ఆర్మూర్/ నిజామాబాద్ సిటీ

బస్సులను పెంచి ఉచిత బస్ పథకంను విస్తరించాలని, ఆర్డీనరి ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీస్‌లను పెంచాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి డిమాండ్ చేశారు. మంగళవారం విప్లవ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని పరిపుష్టి చేయడానికి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పెంచాలని, ఆర్టీసీ సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రగతి శీల మహిళా సంఘం, ప్రగతి శీల యువజన సంఘం ఆధ్వర్యంలో బస్‌డిపో ముందు ధర్నా నిర్వహించారు. డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించినందుకు స్వాగతిస్తున్నామని, ఇదే క్రమంలో మరోపక్క ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులను పెంచి గ్రామీణ సర్వీసులను పెంచాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. చాలా గ్రామాలకు ఆర్టీసీ అసలు బందు చేశారన్నారు. దీనివల్ల ఆటో తదితర వ్యవస్థని మానుకొని మహిళలు ఆర్టీసీ వైపు చూస్తే ఇక్కడ కూడా వీరికి తీవ్రమైన ఇబ్బంధులు ఎదురౌతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ఆర్టీసీ, ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్



నిజామాబాద్‌సిటీ : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఆర్మూర్ :డిపో ఎదుట ధర్నా చేస్తున్న విప్లవ ప్రజా సంఘాల నాయకులు

బస్సులను పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎమ్‌డి అనిస్, పిఒడబ్ల్యు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షా, కార్యదర్శులు సత్తేవ్వ, రమ, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ:ప్రయాణికుల సంఖ్యకు తగిన విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేసింది. ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టు బస్సులను ఏర్పాటు చేయాలని, కులాస్పూర్ గ్రామానికి బస్సులను పంపాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కి వినతిపత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి మాట్లాడుతూ.. అనేక గ్రామాలకు ఇప్పటివరకు బస్సు సౌకర్యాలు కూడా లేవని తెలిపారు. కులాస్పూర్ గ్రామానికి మోపాల్, డిచ్‌పల్లి వైపు నుంచి బస్సు సౌకర్యం కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. మహిళలకు, ప్రయాణికులకు సంఖ్యకు అనుగుణంగా బస్సు సౌకర్యాలను కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శకుంతల, సహాయ కార్యదర్శి గౌరక్క, జిల్లా నాయకులు లలిత, అమూల్య, భాగ్య, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

42పాఠశాలలకు గాను

ఏడు చోట్ల 100శాతం పనులు పూర్తి

- ఎంపిడిఓ రవీందర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మండలంలోని 42 పాఠశాలలకు గాను ఏడు చోట్ల 100శాతం పనులు పూర్తయ్యాయి. త్వరలోనే మిగిలిన చోట్ల పనులను పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడిఓ రవీందర్ అన్నారు. మంగళవారం అయన విలేకరులకు వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా మండలంలో 44 పాఠశాలలు ఉన్నాయని, అందులో నాలుగు రకాల కాంపౌండ్ల కింద మైనర్ రిపేర్, టాయిలెట్ వర్క్స్, ఎలక్ట్రిఫికేషన్, డ్రింకింగ్ వాటర్ విభాగాల కింద 161 పనులు ఉన్నాయని తెలిపారు. అందులో మైనర్ రిపేర్స్ 36 స్కూళ్లకు గాను 8 స్కూల్ 100శాతం కంప్లీట్ అయ్యాయని, మిగితా పనులు దాదాపు 65శాతం పూర్తయిందని, టాయిలెట్ వర్క్స్ లో 42 స్కూళ్లకుగాను ఏడు స్కూళ్ల100శాతం పూర్తయిన మిగిలిన పనులు దాదాపుగా 50శాతం నుంచి 60 శాతం వరకు పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలక్ట్రిషన్ వర్క్స్‌లో 41 స్కూల్ లగాను 29 స్కూలు 100శాతం పూర్తయ్యాయన్నారు. మిగతా వర్క్స్ కూడా రెండు మూడు రోజుల్లో పూర్తి అవుతాయని వివరించారు. డ్రింకింగ్ వాటర్ 42 స్కూల్లో గాను 14 స్కూల్లో 100శాతం పూర్తి కాగా మిగతావి రెండు మూడు రోజుల్లో పూర్తయి మొత్తం మీద 44 స్కూళ్లలో 161 గాను 58 వర్క్స్ 100శాతం పూర్తయిని మిగతావి ఈ రెండు మూడు రోజుల్లో పూర్తయి హెచ్ఎం లకు అప్పచేప్పడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలకు గాను అడ్వాన్స్ కింద 10శాతం డబ్బులు కలెక్టర్ 25 లక్షలు అడ్వాన్స్ కింద ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని స్కూళ్లకు వారి వారి రేషియో ప్రకారం వారి అకౌంట్లోకి అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన బ్యాలెన్స్ అమౌంట్‌పై కలెక్టర్ లేఖ రాయడం జరిగిందని వివరించారు. సిమెంటు పనులు గత వారం రోజుల నుంచి ప్రారంభమయ్యాయని తెలిపారు. కొన్ని రోజులపాటు క్యూరింగ్ అవసరం అని, పనులు 100శాతం పూర్తవుతాయని ఎంపిడిఓ రవీందర్ అశాభావం వ్యక్తం చేశారు. పనులు పూర్తిచేసిన, చేయని వాటిని ప్రధానోపాధ్యాయులకు అప్పగిస్తామని తెలిపారు. బుధవారం నుండి పాఠశాలలు మొదలు కానున్న దృశ్యా విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

హత్యకేసు నిందితులు రిమాండ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం సిఎండి దగ్గర ఒకరిని హత్య చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.మల్లేష్, ఇందల్‌వాయి ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. మృతుడు ఇందల్‌వాయి మండలంలోని మేఘ్యనాయాక్ తండాకు చెందిన లకవత్ వెంగల్ (37)గా గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మేగ్యనాయక్ తండాకు చెందిన లకావత్ వెంగల్‌కు సంబంధించిన భూమిని ఆయన బంధువులు అయిన లకావత్ బిజ్జు, ఏ బిజన్ మామ పేరుపైన ఉన్న భూమి కలిపి ధరణిలో భాగంగా కొత్త పట్టా పాస్‌బుక్ బిజు మామ పేరు మీద వచ్చినందున, అ భూమికి సంబంధించిన రుణమాఫీ, రైతు బంధు డబ్బులు బిజ్జు తీసుకుంటున్నది. ఈ విషయంలో మృతుడు నిందితురాలు అయిన బిజ్జుని, ఆమె కొడుకుని తనకు చెందిన భూమిని తన పేరున పట్టా పాస్‌బుక్ మార్పించాలని కొన్ని రోజులుగా అడుగుతున్నాడని వివరించారు. అయితే అతన్ని చంపేస్తే భూమి తమకే దక్కుతుందని భావించి లకావత్ బిజు అలియాస్ బిజన్, ఆమె కొడుకు లకవత్ అనిల్‌లు, అదే తండాకు చెందిన బనవాత్ బిక్యకు సుపారి ఇస్తామని మాట్లాడుకున్నారు. బనవాత్ భిక్య 6న మండలంలోని సీఎంసీ పరిసర నిర్మానుష్య ప్రాంతాల్లోకి లకవత్ వెంగల్‌ని తీసుకువెళ్ళి నమ్మించి మద్యం తాగించి దారుణంగా హత్య చేయించినట్టు సిఐ మల్లేష్ పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా డిచ్‌పల్లి సిఐ నిందితులు ముగ్గురుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

శ్రీ రుక్మిణి పాండురంగ ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి పాండురంగ ఆంజనేయ అయప్ప ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, ఆయన సోదరుడు ఎన్ఆర్ఐ మహేష్ గుప్త అధ్వర్యంలో ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞం, పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం

ప్రపంచ మార్కెట్‌ను కబళించడానికే

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా

నవతెలంగాణ-ఆర్మూర్

సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం ప్రపంచ మార్కెట్‌ను కబలించడానికే అని, యుద్ధాలను ప్రజలు కోరుకోవడం లేదని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు అన్వేష్ పేర్కొన్నారు. పట్టణంలో జరుగుతున్న పిడిఎస్‌యూ రాష్ట్ర స్థాయి "రాజకీయ విజ్ఞాన తరగతుల్లో, మంగళవారం ఆయన "జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు-మన కర్తవ్యం". అన్న అంశంపై మాట్లాడుతూ.. నేడు సామ్రాజ్యవాదులు మధ్య నెలకొన్న పోటీయే ప్రపంచ యుద్ధాలకు కారణమయ్యాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇజ్రాయిల్ పాలస్తీనా పైన యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టిస్తుందన్నారు. ఇజ్రాయిల్ మానవత విలువలను పాటించకుండా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులను కూడా చూడకుండా తమ నర మేధానికి బలి చేస్తుందన్నారు. ప్రపంచంలో యుద్ధాలన్నీ కూడా సామ్రాజ్యవాదుల కుట్రే నన్నారు. దేశంలో మోడీ కుట్రపూరిత పాలనకు ప్రజలు చెక్ పెట్టారని, మత రాజకీయాలు చెల్లవని ప్రజలు మోడీకీ వాత పెట్టారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరిస్తే ఎంతటివారినైనా బుద్ధి చెప్తారని తెలిపారు. విప్లవ విద్యార్థులు సమాజ పురోగతికి ఉద్యమించాలని, అన్నారు. బలమైన విప్లవ విద్యార్థులుగా బలమైన విప్లవ పోరాటాలను నిర్మించాలని పిలుపును ఇచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జాతీయ యూనివర్శిటీల కో ఆర్డినేటర్ ఎస్ నాగేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్, అనిల్, పృథ్వి రాష్ట్ర సహాయ కార్యదర్శిలు అఖిల్, సాయి కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

నిరాశ్రయ విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో మహతి ఆశ్రమం లోని నిరాశ్రయ విద్యార్థులకు మంగళవారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పట్వారీ గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని, మా వంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. శ్రద్ధగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారీ తులసి కోశాధికారి లక్ష్మీనారాయణ ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీనివాస్ పవార్, మాజీ అధ్యక్షులు పుష్కర్ రావు, ప్రవీణ్ పవార్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు..

చక్కెర పరిశ్రమను ప్రభుత్వమే తెరిపించి నడిపించాలి

ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ




మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

నిజామాబాద్ జిల్లాలో మూతపడిన చక్కెర పరిశ్రమలను కొత్త ప్రభుత్వం వెంటనే తెరిపించి నడిపించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలోని (ఎన్ ఆర్) భవన్లో అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యవర్గ సమావేశం వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ గత పాలకుల తప్పుడు విధానాల మూలంగా జిల్లాలో గల ఎన్ఎస్ఎఫ్ బోధన్, ఎన్‌సిఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలు మూతపడ్డాయని, కొత్త ప్రభుత్వం ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, రైతుకు ఇచ్చిన హామీ మేరకు సబ్ కమిటీ వేసిందని తెలిపారు. ఈ కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే తెరిపించి నడిపించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలని తెలిపారు. అన్ని రకాల పంటలకు, దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని, రుణమాఫీ వెంటనే అమలు పరచాలని కోరారు. ప్రతి పంటల సమయంలో ప్రభుత్వ మద్దతు ధరలు ప్రకటించాలని, కానీ నేటికి మద్దతు ధరలు ప్రకటించడంలో మీన మేషాలు లెక్కపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు పంట పెట్టుబడులపై 50 శాతం అదనంగా ధరలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణనే విత్తనభాండాగారంగా మారుస్తానన్న గత పాలకుల మాటలు ఆచరణలో అమలు కాలేదని, పంట బీమా సౌకర్యాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని అన్నారు. ఈ ప్రభుత్వమైనా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు తగిన నిధులు కేటాయించాలని తెలిపారు. ఆర్మూర్ ప్రాంతంలో పసుపు పరిశోధన బోర్డును ఏర్పాటు చేయాలని, రైతాంగ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన విధానాలను రూపొందించి నిధులు కేటాయించాలని తీర్మానించినట్టు తెలిపారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, బి. సాయిలు , అగ్గు ఎర్రన్న, జిల్లా నాయకులు దేవన్న, డి.బన్నీ, బాబురావు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్ మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో నెంబర్ 42/2010 ప్రకారం డొనేషన్లు గాని క్యాపిటేషన్ ఫీజులు గాని తీసుకోకూడదు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. అలాగే నిజామాబాద్ నగరంలో ఉన్న ఎస్ఎఫ్ఎస్, ఆర్‌బివిఆర్ఆర్, శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్ లాంటి పాఠశాలలో యూనిఫామ్స్, నోట్‌బుక్స్ తాము చెప్పిన చోటనే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు నిబంధన, పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అలాగే ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ ఐదో తరగతి విద్యార్థికి ఆరువేల రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. విద్యాశాఖ అధికారులు ఇట్టి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడంలో వైఫల్యం చెందారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే ప్రైవేటు విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు గణేష్, నగర ఉపాధ్యక్షులు శివ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

ఆరోరోజు బడిబాట

- 12 మంది విద్యార్థుల చేరిక

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో మంగళవారం ఆరవ రోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తూ విద్యాబోధనలో వచ్చిన మార్పుల గురించి వివరించారు. 12 మంది విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను జిల్లా పరిషత్ పాఠశాలలో చేర్పించడానికి ముందుకు వచ్చారని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు టి.సోమలింగంగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ, సాయన్న, ప్రభాకర్, రాధా, లక్ష్మీదేవమ్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

\గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

- ఎస్సై సాయికుమార్

నవతెలంగాణ-భిక్కనూర్

గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సాయి కుమార్ హెచ్చరించారు. సోమవారం రాత్రి, మంగళవారం స్థానిక టోల్‌ప్లాజా వద్ద పోలీసులు వాహనాలను ముమ్మర తనిఖీలు చేశారు. ఎవరైనా గోవులను తరలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రాచూర్ గ్రామానికి మొరం రోడ్డు

- ఎమ్మెల్యే చొరవతో
- గ్రామస్తుల్లో ఆనందం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని రాచూర్ గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం లేక ఏడు దశాబ్దాలకాలంగా ఆ గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామం 161వ జాతీయ రహదారి పక్కన మూడు కిలోమీటర్ల లోపల ఉంది. జాతీయ రహదారి నుంచి గ్రామం వరకు రోడ్డు సౌకర్యం కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయి. వర్షాకాలం మొదలైందంటే ఆ గ్రామ ప్రజలు నరకయాతన ఎదుర్కోవాల్సిందే. గత ఏడాది ఒకరు పురిటి నొప్పులతో బాధపడుతుంటే ఆ గ్రామంలో గల ట్రాక్టర్ ఇంజన్‌పైన ఆ గర్భిణీని తీసుకువెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇలాంటి సమస్యలు గత ఎమ్మెల్యే హనుమంతు షిండే దృష్టికి వెళ్లడంతో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.2కోట్ల 70లక్షలు మంజూరు అయినట్టు శిలా ఫలకాన్ని శంకుస్థాపన చేశారు. ఆ నిధులు ఏమయ్యాయో కానీ ఆ గ్రామానికి బీటీ రోడ్డు నోచుకోలేకపోయింది.



వేయించిన రోడ్డు వద్ద గ్రామస్తులు

ప్రస్తుతం జుక్కల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తోట లక్ష్మీ కాంతారావు రాచూరు గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జాతీయ రహదారి నుంచి గ్రామం వరకు మొరం రోడ్డు వేయించారు. ప్రస్తుత ఎమ్మెల్యే గ్రామస్తుల ఇబ్బందుల పట్ల చొరవ చూపి ముందు జాగ్రత్తగా మొరం రోడ్డు వేయించినందుకు ఆ గ్రామస్తులంతా ఎమ్మెల్యే పనితీరును అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల ఇబ్బందులు దూరం కావాలంటే ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు ప్రత్యేక చొరవ చూపి.. బిటి రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మాల్‌తుమ్మెద గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతు పనులను ఎంపీపీ టేకులపల్లి వినీత మంగళవారం పరిశీలించారు. బుధవారం నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కావస్తుండడంతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట జడ్పీటీసీ సభ్యులు మనోహర్‌రెడ్డి, దుర్గారెడ్డి, రవి, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ

నర్సరీ పరిశీలన..

మండలంలోని మాల్‌తుమ్మెద గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని మంగళవారం ఎంపీపీ టేకులపల్లి వినీత పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెరుగుతున్న మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట జెడ్పీటీసి సభ్యుడు మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో పర్బన్న, దుర్గారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్సింలు ఉన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-సదాశివనగర్

మండ లంలోని పద్మాజివాడి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, రజాకార్లపై తిరగబడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రాస నరసయ్య జ్ఞాపకార్థం కొడుకు లక్ష్మణ్, మిరుదొడ్డి సాయవ్వ జ్ఞాపకార్థం మనుమడు సంతోష్ విగ్రహ ఏర్పాటుకు ముందుకొచ్చారు. రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చాకలి రాజయ్య, జిల్లా కార్యదర్శి జువ్వాడి సంగయ్య, మండల అధ్యక్షుడు తిమ్మాజీవాడి రాజయ్య, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తీగల ఎల్లాగౌడ్, నాయకులు, రజక సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

బోరు మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని శెట్పల్లి గ్రామంలో బోరు మోటర్‌ను ప్రారంభించినట్టు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కిష్టాగౌడ్ మంగళవారం తెలిపారు. శెట్పల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయ సమీపంలోని మూడో వార్డులో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో కాలనీవాసులు, వార్డు సభ్యులు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు దృష్టికి తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఆయన వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే బోర్ తవ్వకాన్ని చేపట్టి బోర్ మోటారు బిగించారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వార్డు ప్రజలు అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కిష్టాగౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శివకుమార్, మండల నాయకుడు దశరథ్ నాయక్, శీను, కిషన్ తదితరులున్నారు.

మిషన్ భగీరథ సర్వే

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మాసన్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ సర్వే నిర్వహించినట్టు పంచాయతీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామంలో గల నల్లాల వివరాలు సేకరిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట కారోబార్ నరసింహులు ఉన్నారు.

అభాగ్యుడికి అండగా నిలిచిన ఇంద్రజాలికుడు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఏ ఆధారం లేకుండా ఒంటరిగా జీవిస్తున్న గ్రామానికి చెందిన గంగయ్యకు అండగా కంచర్ల గ్రామానికి చెందిన ఇంద్రజాలికుడు సంతోష్ కుమార్ అండగా నిలిచారు. తన వంతు సహాయార్థంగా సంతోష్ పుట్టినరోజు సందర్భంగా దుస్తులు, పండ్లు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి తనవంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



దుస్తులు, పండ్లు అందజేస్తున్న దృశ్యం

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 9 గంటలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేస్తారని, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించనున్నట్టు మండల అధ్యక్షులు మల్లికార్జున్ తెలిపారు.

నేడు సమస్యల పరిష్కార వేదిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు ట్రాన్స్‌కో డి.ఈ సాలియానాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో ఉంటుందని పేర్కొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరించాలి

- తహసీల్దార్, ఎంపీడీవోలకు దరఖాస్తులు అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో మండలానికి సంబంధించిన ప్రజలు వేసిన ఫిర్యాదుల వివరాలను రాజంపేట్ మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడీవోలకు మండల బీజేపీ నాయకులు ఎమ్మెల్యే తరపున దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా తనకే సంప్రదిస్తే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని ఇచ్చిన మాటప్రకారం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారని తెలిపారు. అందులో వచ్చిన వ్యక్తిగత సమస్యలు, విద్య, వైద్యం సంబంధించిన సమస్యలు తన పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా వచ్చిన ఫిర్యాదుల్లో రెవెన్యూ, రేషన్ కార్డులకు సంబంధించిన ఫిర్యాదులను తహసీల్దార్‌కు, పింఛన్, పారిశుధ్యానికి సంబంధించిన ఫిర్యాదులను ఎంపీడీవోకు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఎన్నికల కోడ్ దృష్ట్యా అధికారులకు ఇవ్వడం కుదరలేదన్నారు. వీటి పరిష్కారం విషయంలో అధికారులు ఎమ్మెల్యేకు వివరణ ఇస్తారని వివరించారు. మండలానికి సంబంధించి తహసీల్దార్‌కు 17 ఫిర్యాదులు, ఎంపీడీవోకు 4 ఫిర్యాదులు ఇచ్చినట్టు తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా ఫిర్యాదుల పెట్టెలో వేస్తే నేరుగా ఎమ్మెల్యే దృష్టికి వెళ్తుందని అన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఆర్టీసీలో బస్సుల సంఖ్యను పెంచాలి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం మహిళ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం కోసం మరిన్ని బస్సులను పెంచాలని ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత ప్రయాణ సౌకర్యం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగాక రద్దు చేయాలని ఆలోచిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీనిచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు పరుస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, దీన్ని అలాగే కొనసాగిస్తూ బస్సుల సంఖ్యని పెంచాలని కోరారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బోధన్ బస్ డిపో ముందు ధర్నాచేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఎం శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు బీపాషా బేగం, గంగామణి, లక్ష్మి, సాయవ్వ, రేహనా బేగం, కళావతి, హైమది, కే నాగమణి, సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

విరాళం అందజేత

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన దేవర గట్టు శ్రీనివాస్ రూ.40 వేయిలు విరాళంను ఆలయం కమిటీ అధ్యక్షులు ఆశంశెట్టి పోచయ్యకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్ల పోచమ్మ ఆలయం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు బొమ్మేరా శ్రీనివాస్, రవికుమార్, మోహన్‌రెడ్డి, నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



విరాళాన్ని అందజేస్తున్న శ్రీనివాస్

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకు నివాళి

నవతెలంగాణ-బోధన్

రామోజీ గ్రూపు సంస్థల అధిపతి రామోజీరావుకు ప్రెస్‌క్లబ్ బోధన్ ఆధ్వర్యంలో మంగళవారం నివాళులు అర్పించారు. స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామోజీరావు మీడియా రంగానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సలహాదారు బలరామరాజు, అధ్యక్షుడు తేళ్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఖుర్షిద్, రాజులాల్, మధు, స్వామి, రాజేష్, రాజశేఖర్, జగన్, శివ, మెరాజ్, రఫీఖ్ అహ్మద్, గోపి, శివప్రసాద్, సునీల్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా పుస్తకాలు విక్రయించొద్దు

నవతెలంగాణ-బోధన్

ప్రయివేటు పాఠశాలల నిర్వాహకులు పాఠశాలలో పుస్తకాలు, నోటు పుస్తకాలు అనుమతి లేకుండా విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఈఓ నాగనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ గుర్తింపు కలిగిన పాఠశాలలోనే తమ విద్యార్థులను చేర్పించాలని సూచించారు.

మిషన్ భగీరథ సర్వే వివరాలను పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామంలోని పలు వార్డులలో మిషన్ భగీరథ సర్వే వివరాలు ఇంతవరకు వచ్చాయని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో మిషన్ భగీరథ కుళాయిల వివరాలను యుద్ధ ప్రాతిపదికపైన పూర్తి చేసి నివేదికను అందజేయాలని గ్రామ కార్యదర్శి రాజేందర్ రావును ఆదేశించారు. అవసరమైతే ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బందిని సహాయం తీసుకోవాలని వారు సూచించారు.



సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-జుక్కల్

గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన మండలంలోని నాగల్‌గావ్ గ్రామ అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి సుమారు మూడు రోజుల క్రితం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే జుక్కల్ ఎస్సైని సంప్రదించాలని సూచించారు. 8712686178, 8712686176, 8712686170 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కామారెడ్డి

గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్టు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడ్లూరు గ్రామ శివారులో బ్రిడ్జి దగ్గర గుర్తు తెలియని వ్యక్తి స్పృహ తప్పి పడిపోవడంతో పోలీసులకు సమాచారం రాగా.. అతన్ని వెంటనే అంబులెన్స్ ద్వారా కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి చనిపోయాడు. ఆ వ్యక్తి ఎరుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడు. ఈ వ్యక్తి వివరాలు తెలిసిన ఎవరైనా దేవునిపల్లి పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని దేవునిపల్లి ఎస్సై తెలిపారు. కామారెడ్డి రూరల్ సిఐ నెంబర్ 8712686148, దేవునిపల్లి ఎస్ఐ నెంబర్ 8712686150 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



సెట్విన్ ద్వారా వివిధ వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ

- సంస్థ కోఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్

నవతెలంగాణ-కామారెడ్డి

సెట్విన్ ద్వారా వివిధ వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నామని ఆ సంస్థ కోఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసిఎ, పీజిడిసిఎ, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గంవర్క్, మెహందీ కోర్సులలో మూడు మాసాల పాటు శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. శిక్షణా కాలంలో ఉచిత స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తామని ఆయన తెలిపారు. కోర్సు పూర్తి చేసిన పిదప సెట్విన్ ప్రభుత్వ సంస్థ ద్వారా క్యూఆర్‌కోడ్ సర్టిఫికెట్ అందజేస్తామని వివరించారు. ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 7386180456 లేదా 7989159121 నెంబర్‌ను సంప్రదించాలని మొయిజుద్దీన్ తెలిపారు.

మోడల్ స్కూల్, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని మేనూర్‌లో గల తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాలలో ఆరో తరగతికి 38 సీట్లు, ఏడో తరగతికి 42 సీట్లు, 8వ తరగతికి 16 సీట్లు, 9వ తరగతికి 31 సీట్లు, 10వ తరగతికి 29 సీట్లు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. అలాగే కళాశాలలో మొదటి సంవత్సరం చదువుల కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఈసి కోర్సులలో ఖాళీల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో బధిర (చెవిటి) బాల, బాలికలకు వారి తల్లిదండ్రులు ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల, కరీంనగర్ 2024-25 విద్యా సంవత్సరానికి బాలబాలికలకు ఒకటవ తరగతి నుంచి ఆరవ తరగతి వరకు ఇంగ్లీష్, తెలుగు మీడియాలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా మహిళా, శిశ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బావయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ పాఠశాలలో ప్రవేశాలకు 6 నుంచి 14 సంవత్సరాల వయసు కలిగిన బాల, బాలికలు అర్హులు. ప్రవేశం కోసం సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, టీసీ, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో బదిరుల ఆశ్రమ పాఠశాల మల్కాపూర్ రోడ్డు, శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, విజయపురి కాలనీ కరీంనగర్‌లో నేరుగా సంప్రదించాలని సూచించారు. మరింత సమాచారానికి 9000013639, 9000221301, 9666868755, 94914762532 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-బోధన్

నిబంధనలు పాటించని ప్రయివేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు ఆర్టీసీ అధికారులకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ బస్సులు ఫిట్‌నెస్ బస్సు కండిషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్, బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండేలా చూడాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

నవతెలంగాణ-లింగంపేట్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అటవీశాఖ మంబోజిపేట బీట్ ఆఫీసర్ మౌనిక అన్నారు. మంగళవారం మండలంలోని ముంబాజిపేట్ తండాలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద మొక్కలను నాటి ప్రకృతిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలరాం నాయక్, బీట్ ఆఫీసర్ మౌనిక, గోవింద్, వెంకట్రాం, మంజ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ అపహరణ

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ గ్రామ శివారులో మంగళవారం ఉదయం వంగటి దత్తరెడ్డి వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులో ఉన్న రాగి వైర్లు చోరీ చేశారని ఏఈ ధర్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో రైతుల పొలాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

స్కూల్ యూనిఫామ్‌ల వితరణ


యూనిఫామ్‌లను అందజేస్తున్న ఎంఈవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్
మండలంలోని బడా భీంగల్ గ్రామంలో ప్రభుత్వ స్కూల్స్ పున:ప్రారంభం కావడంతో యంపిపిఎస్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు ఐకేపి బడా భీంగల్ టీం స్కూల్ విద్యార్థులకు సరిపడే స్కూల్ యూనిఫామ్ మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా ఎంఈఓ స్వామి మాట్లాడుతూ.. పట్టుదలతో చదివితే విజయం మన దగ్గరికి వస్తుందని జీవితంలో మంచి స్థాయిలో ఉండాలంటే ఈ ఒక్క చదువుతోనే సాధ్యమని పిల్లలకు వివరించారు. వీరిలో ఎమ్ ఈఓ స్వామీ, ఏపిఎమ్ రవీందర్, బడా భీంగల్ జప్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఎమ్‌పిపి ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నీలా రాణి, ఐకేపి మెంబెర్స్, వీఓఏలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్స్, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్ ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రంలో చోరీ

నవతెలంగాణ-ఆర్మూర్
మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో చోరీ జరిగిన సంఘటన వెలుగు చూసింది. గత శుక్రవారం రాత్రి జరిగిన చోరీలో ఒక ఫ్యాను, సిలిండర్ 2,, బిపి ప్యాడ్లు గుర్తుతెలియని ఎత్తుకెళ్లారు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు కాలనీలో విధులు నిర్వహించుకొని తిరిగి వచ్చేసరికి ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడ్డారు. స్థానికుల సహాయంతో ఇద్దరు దొంగలను పట్టుకొని పోలీసులకు సమాచారం అందించగా దొంగలించిన సామాన్లను స్క్రాపు దుకాణదారునికి విక్రయించినట్లు తెలిసింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరు దొంగలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

- ఏఐటీయూసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణ
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు రూ.10000 పెంచి ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 10 కోట్ల బిల్లులన్నీ కూడా ఇవ్వాలని ఇవ్వనిచో సమ్మె చేయటానికి వెనుకాడమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి హెూమయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి మాట్లాడుతూ.. 23 సంవత్సరాల్లో ఇంతవరకు నాలుగు, ఐదు నెలల బిల్లులు ఏ ప్రభుత్వం కూడా పెండింగ్లో పెట్టలేదని అన్నారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బడ్జెట్ లేదని లో బడ్జెట్ ఉన్నదని, గత ప్రభుత్వం బాకీ చేసి ఉన్నదని బడ్జెట్ ఇవ్వలేని పరిస్థితులను చెప్పి జిల్లాకు పది కోట్ల రూపాయలు పెండింగ్లో పెడతుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను ఏ విధంగా చేస్తారనేది ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. ఇప్పుడు ఉన్న నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే సంసారాలే నడిపించుకోలేని పరిస్థితి ఉంటే, ఇప్పుడు ఈ మధ్యాహ్న భోజన బిల్లులు పెండింగ్లో ఉంటే బంగారం కుదవపెడుతున్నారని తెలిపారు. మళ్లీ స్కూల్, పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాయన్నారు. నాలుగు, ఐదు రోజులలో పెండింగ్ బిల్లులు మొత్తం క్లియరెన్స్ చేస్తే తప్ప రాబోయే కాలంలో వంట చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు.



ధర్నాలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తాం, నిత్యవసర వస్తువులన్నీ సరఫరా చేస్తామని చెప్పిందన్నారు. సమస్యలను పరిష్కరించాలని, వంటపాత్రాలు గత 14 సంవత్సరాల క్రితం ఇచ్చారని అన్నారు. వంటపాత్రాలు పాడైపోయాయని, మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తింపు కార్డులు, పోసిటింగ్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐడెంటి కార్డులు, పోసింగ్ ఆర్డర్ కాపీలు, వంట పాత్రలు కార్మికుడికి ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాము. ఈ సమస్యలన్నీ పరిష్కరించని ఎడల సమ్మెకు వెనకాడమని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి, కవిత, నరేష్, గంగాధర్, లలిత, రూప, ప్రతి మండలాల నుంచి వచ్చిన కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం


సమావేశంలో పాల్గొన్న సభ్యులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం స్థానిక ఎంపీపీ మాధవి బాల్రాజ్‌గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. మండలంలో 55 పాఠశాలల్లో వసతుల కల్పన కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా 35లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ ఏడాది 10వ తరగతి ఫలితాల్లో 92 శాతం ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి రాజాగౌడ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది పచ్చిరొట్టె విత్తనాలను 60 శాతం సబ్సిడీపై సరఫరా చేసామని, గత యాసంగిలో రైతుబంధు కింద 13,753 మంది రైతులకు 8కోట్ల 64 లక్షలు రైతుల ఖాతాలలో జమ చేసినట్టు వివరించారు. అదే క్రమంలో వివిధ శాఖల అధికారులు నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, జెడ్పిటిసి ఉషాగౌడ్, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ శ్రీధర్‌గౌడ్, వివిధ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో చోరీ

నవతెలంగాణ-ఆర్మూర్
మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి న్యూ ఆగ్రో ఇరిగేషన్ ఇంజనీరింగ్ వర్క్ షాప్‌లో మంగళవారం గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు .షాపులో సుమారుగా లక్షన్నర విలువగల కేబుల్ వైర్లు ,ఒక టీవీ ఎత్తుకెళ్లినట్టు తెలిసింది. కాగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు షాపు యజమాని తెలిపారు.

సాంఘిక బహిష్కరణలు చేయడం సిగ్గుచేటు


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్
జిల్లాలో సాంఘిక బహిష్కరణలు చేయడం సిగ్గుచేటని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అనీష్ అన్నారు పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బహిష్కరణలు జరగకుండా చూడాలని, చట్టానికి అందరూ సమానమేనని, కుల మతాల మధ్య వ్యత్యాసం ఉండరాదని అన్నారు. కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ నిశాంత్, కుమ్మర్ ప్రశాంత్ ,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులు


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల
మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శివరాత్రి రవి ఇటీవలే అకాల మరణం పొందాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో... గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అందరు ఒకేచోట చేరి బాధిత కుటుంబానికి 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇక ముందు ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం చేయడానికైనా ముందుంటాం అని భరోసాను అందించారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం,తాళ్ళ రాంపూర్ మాజీ సర్పంచ్ భానుప్రసాద్,నాయకులు అంజిరెడ్డి,బోనగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ ఒత్తిడితోనే వయోపరిమితి పెంపు

నవతెలంగాణ-మందమర్రి
ఐఎన్టీయూసీ ఒత్తిడితోనే పెండింగ్‌లో ఉన్న వయోపరిమితి పెంపు సాధ్యమైందని సెంట్రల్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపల్లి సమ్మయ్య తెలిపారు. మంగళవారం సంఘ కార్యాలయంలో యూనియన్ నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వ ఉద్యోగాల గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాల నుండి 40సంవత్సరాలకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సంఘం సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ యాజమాన్యంపై ఎప్పటికప్పుడు ఒత్తిడి తెచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో పెండింగ్‌లో ఉన్న వయోపరిమితి పెంపు ఉత్తర్వులు వచ్చాయన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే యూనియన్ కేవలం ఐఎన్టీయూసీయేనని మరోసారి రుజువైందన్నారు. కార్యక్రమంలో పుల్లూరి లక్ష్మణ్ కాంగ్రెస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్, దేవి భూమయ్య, సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ దోశెట్టి చంద్రశేఖర్, ఏరియా సెక్రెటరీ కరుకూరి తిరుపతి పాల్గొన్నారు.

పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్లపేట గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావులను తయారు చేసిన ఘనత ప్రభుత్వ పాఠశాలలదని అన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అందుకు కావలసిన వసతులన్నీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉంటాయని నిరూపించారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

దుర్కిలో.. అనుమానాస్పద ఒకరు మృతి


ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్
నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని సోమా లింగేశ్వర మందిరం వెనుక ఉన్న గుట్టపై అదే గ్రామానికి చెందిన మావూరం బాలారం (42) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గత వారం రోజుల క్రితం పని మీద వెళుతున్నానని ఇంటి వద్ద భార్య మంజులకు చెప్పి వెళ్లిన వ్యక్తి రెండు రోజులకు రాకపోవడంతో నసురుల్లాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నాం సోమా లింగేశ్వర గుట్ట వద్ద ఓ శవం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో నసురుల్లాబాద్ ఎస్ఐ లావణ్య, బాన్సువాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించారు. శవం పూర్తిస్థాయిలో కుళ్లిపోవడంతో స్థానికుల, కుటుంబ సభ్యుల సమాచారంతో దుర్కి గ్రామానికి చెందిన బాలారంగా గుర్తించారు. శవ పంచనామా కోసం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తిది హత్య, లేక ఆత్మహత్యనా అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు.

మత్స్యకారుల సహకార సంఘం భవన నిర్మాణానికి

నిధులు కేటాయించాలి

- జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ

నవతెలంగాణ-కామారెడ్డి
జిల్లా మత్స్యకారుల సహకార సంఘం కొత్తగా భవనం నిర్మాణం చేపట్టేందుకు కావలసిన నిధులను ఇవ్వాలని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్‌ను కోరుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా మత్స్యకారుల సహకార సంఘం మొదటి కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతను బట్టి నూతన సభ్యత్వాలను తీసుకుంటామని తెలిపారు. మత్స్యకారులకు అందే వివిధ సంక్షేమ పథకాలపై సభ్యులతో చర్చించారు. జిల్లా మత్స్య సహకార సంఘం కామారెడ్డి పేరుతో నూతన ఉమ్మడి సేవింగ్స్ ఖాతాను ప్రారంభించుట విషయమై సభ్యులతో చర్చించినట్లు చెప్పారు. సమావేశంలో మత్స్యకారుల సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్ కె.వరదారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల సాయిలు, డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

మూడు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-మద్నూర్
మూడు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు రిమాండ్ చేశారు. వివరాలిలా ఉన్నాయి.. మద్నూర్ గ్రామానికి చెందిన దరస్వర్ కిరణ్ కుమార్ అనే వ్యక్తి మొదటగా పది రోజుల క్రితం మద్నూర్‌లోని వైన్స్ షాప్‌లో పై నుండి దిగి కౌంటర్‌లో రూ.23,200 దొంగతనం చేశాడు. ఆ తరువాత రెండు రోజులకి మేనూర్ శివారులో గల అయ్యప్ప టెంపుల్ తాళం పగలగొట్టి 4 విగ్రహాలను ఎత్తుకొని పోయి దెగ్లూర్‌లో గల ఒక వ్యక్తికి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేశాడు. అనంతరం మొఘ గ్రామంలో పుల్లవర్ లక్ష్మణ్ అనే ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో గల రూ.1200 ఎత్తుకెళ్లాడు. మంగళవారం దెగ్లూర్ నుండి పెద్దశక్కర్గ గ్రామం వైపు పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా కిరణ్ కుమార్ అనే వ్యక్తి భయంతో పరుగెత్తగా అతన్ని పట్టుకొని విచారించారు. దొంగతనానికి పాల్పడినట్టు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.1200, ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని అతడిని రిమాండ్ చేశారు. దెగ్లూర్‌కు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

కేశ్‌పల్లి గ్రామవాసి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి
జక్రానపల్లి మండలంలోని కేశ్ పల్లి గ్రామానికి చెందిన మున్నూరు జగదీష్ (28) మృతదేహం లభ్యమైంది. ఎస్సై మహేష్ వివరాల ప్రకారం... జక్రాన్ పల్లి మండలంలోని కేశ్ పల్లి గ్రామానికి చెందిన మున్నూరు జగదీష్ ఈనెల 13 నుంచి కనిపించడం లేదు ఆయన తల్లి మున్నూరు బాలమణి జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు చేసినట్లు ఎస్ఐ మహేష్ వివరించారు. మిస్సింగ్ వ్యక్తిని వెతుకుచుండగా మంగళవారం యానంపల్లి గ్రామ శివార్లో మృతదేహం ఉందని సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఎప్పుడో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని బావ బండారి సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మార్చురీకి తరలించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.


లభ్యమైన మృతదేహం

కుక్కల దాడిలో 15 గొర్రెల మృతి

- 10 గొర్రెల పరిస్థితి విషమం
- 2 లక్షల వరకు ఆస్తినష్టం

నవతెలంగాణ-ఏర్గట్ల
మండల కేంద్రానికి చెందిన మెరుగు ముత్తెన్నకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందాయి. గొర్రెలు చనిపోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మండల పశువైద్యాధికారిణి రాజ్యలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ఏర్గట్లకు చెందిన మెరుగు ముత్తెన్న గొర్రెలు కొట్టంలో నిద్రిస్తున్న సమయంలో కుక్కలు మందపై దాడిచేయడంతో 15 గొర్రెలు చనిపోయాయని, 10 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని, 20 గొర్రెలకు చిన్నచిన్న గాయాలయ్యాయని తెలిపారు. దాదాపు 2 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... బతుకు దేరువు కోసం అప్పుచేసి గొర్రెలను కొనుగోలు చేశామని తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.


కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

ఐటీఐ అడ్మిషన్ల గడువు పొడిగింపు

నవతెలంగాణ-జన్నారం
ప్రభుత్వ ఐటీఐలో మొదటి దఫా అడ్మిషన్ దరఖాస్తుల గడువు పొడిగించినట్లు జన్నారం ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ ట్రేడ్స్‌లో శిక్షణ పొందడానికి మొదటి దఫా సీట్లకు జూన్ 14 వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. ఐటీఐ.తెలంగాణ.జీవీ.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు ఎస్ఎస్‌సీ మెమో, కుల ధృవీకరణ, బోనఫైడ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, టీసీ, ఎంప్లాయిమెంట్, ఆధార్ సెల్ నెంబర్ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.